విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య

www.suryaa.news



# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

20-3-2026


వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 199

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## తుది నిర్ణయానికి విజయసాయిరెడ్డి!

చేరేది ఆ పార్టీలోనే

జూన్ తరువాత ఫుల్ క్లారిటీ

2లో

## రోజాకు వైసీపీలో కష్టమే!

రేవంత్ తో కరచలనం చేస్తారా?

జగన్మోహన్ రెడ్డి ఆగ్రహం

మహిళా నేతకు షాక్ తప్పదా?



## తెలంగాణ బిజెపిలో అప్పుడే మంత్రి పదవుల పంపకాలు!

ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టు ఉంది తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పరిస్థితి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె అధికారంలోకి వస్తామని కలలు కంటోంది బిజెపి. అయితే అందులో తప్పులేదు కానీ.. అప్పుడే కొందరు నేతలు మంత్రి పదవులు పంచుకుంటున్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ఫలానా మంత్రిని నేనే అంటూ బాహాటంగా ప్రకటిస్తున్నారు. నిన్ననే అటువంటి ప్రకటన చేశారు

ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించని కమలం

నేతల మధ్య విభేదాల పర్వం

ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు వైనం



**హైదరాబాద్, ప్రభాత సూర్య:** ఆర్మూరు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి. ఏకంగా ఈ రాష్ట్రానికి తానే హోం శాఖ మంత్రి అవుతానని తేల్చి చెప్పారు. అయితే ఇది ప్రకటన మాత్రమే కాదు.. ఏకంగా మాజీ మంత్రి హరీష్ రావు వద్ద ఈ వ్యాఖ్యానాలు చేశారు.

**8 సీట్లకే పరిమితం..**

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో 8 సీట్లలో విజయం సాధించింది భారతీయ జనతా పార్టీ. 117 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న తెలంగాణలో కేవలం ఎనిమిది స్థానాలకే పరిమితం అయింది.

2లో



## కోమటిరెడ్డి ఎక్కడ?

### సినిమా అవార్డుల వేడుకకు హాజరుకాని సినిమాటోగ్రఫీ మంత్రి

**తెలుగు సినిమా కళాకారులకు, సాంకేతిక నిపుణులకు తెలంగాణ ప్రభుత్వం గద్దర్ పేరిట నెలకొల్పిన అవార్డులను ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రదానం చేసింది. అయితే సినిమాలకు సంబంధించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి గైర్హాజరయ్యారు. అవార్డుల ఎంపిక కమిటీ ఏర్పాటు దగ్గర్నుంచి అందజేత దాకా ఆయన దూరంగానే ఉన్నారు. దీంతో సినిమా పరిశ్రమకు సంబంధించిన విషయాల్లో ప్రభుత్వ పెద్దల మధ్య విభేదాలు వచ్చాయా? అన్న చర్చ జరుగుతోంది.**

- వైభవంగా గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం
- అన్నీ తానైన ఉప ముఖ్యమంత్రి భట్టి
- గతేడాది వేడుకకూ వెంకటరెడ్డి గైర్హాజరు
- విధాన నిర్ణయాల్లో విభేదాలే కారణమా?
- మంత్రివర్గ ప్రక్షాళనలో శాఖ మారే అవకాశం

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** ఉమ్మడి రాష్ట్రంలో సినిమాలకు నంది అవార్డుల పేరిట ఇచ్చిన పురస్కారాలను తెలంగాణ ప్రభుత్వం గతేడాది నుంచి తిరిగి అందజేస్తున్న విషయం తెలిసిందే. ప్రజా గాయకుడు గద్దర్ పేరిట నెలకొల్పిన ఈ అవార్డులను 2025 సంవత్సరానికి సంబంధించి



2లో

## నేడు బడ్జెట్..

మధ్యాహ్నం 12 గంటలకు ప్రవేశపెట్టనున్న తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో కీలకమైన ఘట్టానికి ముహూర్తం కుదిరింది. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రేపు వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో కీలకమైన





## ప్రభుత్వ విప్ లుగా అద్దంకి, బల్మూరి

### శాసనమండలిలో విప్ లుగా నియామకం

- అసెంబ్లీలో విప్ లుగా వేముల వీరేశం,
- యెన్నం శ్రీనివాసరెడ్డి, విజయరమణారావుకు చాన్స్

తెలంగాణలో అసెంబ్లీ, శాసన మండలి సమావేశాలు వాడీవేడిగా సాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

## రోహిత్‌రెడ్డి ఫాంహౌస్ సీజ్?

రెవెన్యూ అధికారులకు పోలీసులు లేఖ ఇచ్చే అవకాశం

డ్రగ్స్ కేసులో బిగుస్తున్న ఉచ్చు

మూడో రోజు సుదీర్ఘ విచారణ

ఎంపీ పుట్టా మహేశ్ మినహా మిగిలిన ఏడుగురు విచారణకు హాజరు.. డ్రగ్స్ మూలాలపైనే పోలీసుల దృష్టి

మొయినాబాద్, శంషాబాద్ రూరల్ : ఫాంహౌస్‌లో డ్రగ్స్ పార్టీ కేసులో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. డ్రగ్స్ పార్టీలో గన్ ఫైరింగ్ చేయడంతో ఇప్పటికే రోహిత్‌రెడ్డితోపాటు అతని తమ్ముడు రితీష్‌రెడ్డి,



2లో

## ఇంధన వనరులపై దాడులా?

తీవ్రంగా ఖండించిన భారత్

చర్చలు, దౌత్యమే మార్గం: మోదీ

యుద్ధ పరిణామాలపై ఆందోళన

ఒమన్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేసియా అధినేతలతో సంభాషణ

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో కీలక ఇంధన వనరులపై దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. "ప్రపంచమంతటినీ ఎంతగానో కలతకు గురి చేసే అంశమిది.


## రైతు నామ సంవత్సరం

ఈ లక్ష్య సాధన కోసం మా పాలన కొనసాగుతుంది

శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి

22న రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని వెల్లడి

హైదరాబాద్: రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజు చేయడమే లక్ష్యంగా తమ పాలన కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని రైతు నామ సంవత్సరంగా మారుస్తామని వెల్లడించారు. గురువారం రవీంద్రభారతిలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



# కోమటిరెడ్డి ఎక్కడ?

(మొదటి పేజీ తరువాయి)

విజేతలకు గురువారం ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రదానం చేశారు. అయితే సినీ పరిశ్రమకు చెందిన వారికి అవార్డుల ప్రదాన కార్యక్రమం జరిగితే.. సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గైర్హాజరయ్యారు. అంతేకాదు.. అవార్డుల వేడుకలో ఆయన పేరును కూడా ఎవరూ ప్రస్తావించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాత్రమే హాజరయ్యారు. కార్యక్రమం ఆసాంతం భట్టివిక్రమార్క ఆధ్వర్యంలోనే జరిగింది. ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎఫ్ డీసీ) చైర్మన్ దిల్ రాజు పర్యవేక్షణలో నిర్వహించారు. పలు కేటగిరీల్లో అవార్డుకు ఎంపికైన వారితోపాటు కోలీవుడ్ నుంచి ఖుష్బూను, బాలీవుడ్ నుంచి మాధురీ దీక్షిత్ ను, రితేశ్ దేశ్ ముఖ్-జెనీలియా దంపతులను రప్పించారు. ఉత్తమ చిత్రం, ఉత్తమ నటీనటులు, ఉత్తమ సాంకేతిక నిపుణులతోపాటు ప్రత్యేక అవార్డులను సీనియర్లకు ఇవ్వడం ద్వారా వారందరినీ రప్పించ కార్యక్రమానికి గ్లామర్ వచ్చింది. అవార్డు అందుకునేందుకు చిరంజీవి, కమల్ హాసన్, జయసుధ వంటి సీనియర్లతోపాటు నాగచైతన్య, రష్మిక, అతిథులుగా నాగార్జున, రామ్ చరణ్ వంటి వారు వచ్చారు. శ్రేయా ఘోషాల్, దేవిశ్రీ ప్రసాద్ తో పాటలు పాడించడం వంటి కార్యక్రమాలతో వేడుక వైభవంగానే జరిగింది. విజేతలకు అవార్డు, ప్రశంసాపత్రంతోపాటు రూ.10 లక్షలు, రూ.5 లక్షలు, రూ.3 లక్షల చొప్పున నగదు బహుమతిని కూడా అందజేశారు.



కోమటిరెడ్డి ప్రస్తావన కూడా లేకుండా..

అవార్డుల వేడుకకు వచ్చిన వారంతా సహజంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ప్రశంసల వర్షం కురిపించారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కనూ పొగిడారు. కానీ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రస్తావన ఎవరూ తేలేదు. ఇప్పుడేకాదు.. అవార్డుల ఎంపికకు జ్యూరీని నియమించినప్పుడు కూడా ఆయన ప్రమేయం లేకుండా పోయింది. ఇందుకు సంబంధించిన వ్యవహారాలన్నింటినీ ఉప ముఖ్యమంత్రే స్వయంగా చూసుకున్నారు. చివరికి అవార్డుల ప్రదానం రోజైనా సంబంధిత శాఖ మంత్రి హాజరు కాకుండా పోతారా? అన్న అభిప్రాయం అందరిలోనూ ఉంది. కానీ, ఆయన మాత్రం దూరంగానే ఉండిపోయారు. గతేడాది పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న అవార్డులను ఒకేసారి ప్రదానం చేసినప్పుడు కూడా వేడుకకు కోమటిరెడ్డి దూరంగానే ఉన్నారు. దీంతో సినిమాటోగ్రఫీ శాఖను ఆయన పర్యవేక్షిస్తున్నారా? లేదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారీ బడ్జెట్ సినిమాలకు మొదటివారం టికెట్ ధరలు పెంచుకునే అవకాశమిచ్చే విషయంలో ప్రభుత్వ పెద్దల మధ్య విభేదాలు వచ్చాయన్న అనుమానాలున్నాయి. పుష్ప-2 సినిమాకు సంబంధించి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్సులోని సంధ్య థియేటర్ కు ఆ సినిమా హీరో అల్లు అర్జున్ వెళ్లిన సందర్భంగా తొక్కిసలాట చోటుచేసుకోవడం తెలిసిందే. ఆ ఘటన నేపథ్యంలో.. ఇకపై ఎవరి సినిమాలకూ కెట్ రేట్లు పెంచుకునే అవకాశం ఇచ్చేది లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి అప్పట్లో అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. ఈ విషయాన్నే ఆ శాఖ మంత్రి కోమటిరెడ్డి కూడా వెల్లడించారు. కానీ, ఆ తరువాత విడుదలైన కొన్ని సినిమాలకు తిరిగి టికెట్ రేట్ల పెంపునకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అయితే ఈ విషయంపై సంబంధిత శాఖ మంత్రిగా కోమటిరెడ్డి సమాచారం కూడా లేకుండా పోయింది. దీంతో ఆయన అప్పటినుంచే సినీ పరిశ్రమ వ్యవహారాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో ప్రభుత్వంలో ఏం జరుగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి త్వరలో మంత్రివర్గ ప్రక్షాళన చేసే యోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సినిమాటోగ్రఫీ శాఖను కోమటిరెడ్డి నుంచి తప్పించి మరొకరికి ఇస్తారన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.

## తెలంగాణ బిజెపిలో అప్పుడే మంత్రి పదవుల పంపకాలు!

(మొదటి పేజీ తరువాయి)

అవి కూడా గ్రేటర్ పరిధిలో.. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో.. నగరాల పరిధిలో మాత్రమే విజయం సాధించింది. ఇప్పటికీ తెలంగాణలోని పల్లె ప్రాంతాల్లో విస్తరించలేకపోయింది బిజెపి. మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మూడో స్థానంలో.. చాలా తక్కువ స్థానాలకే పరిమితం అయింది. అటువంటి పార్టీ 2028 ఎన్నికల్లో అధికారంలోకి వస్తుందంటే నిజంగా నమ్మశక్యం కాదు. పార్టీని గ్రామస్థాయికి విస్తరించాలన్న ప్రయత్నాలు జరగడం లేదు కానీ.. అధికారంలోకి వచ్చేస్తాం అంటూ నేతలు కలలుగంటున్నారు.

**ఎంపీలు గెలిచేసరికి..**

భారతీయ జనతా పార్టీలో ఈ రకం ధీమా రావడానికి కారణం మొన్నటి సార్వత్రిక ఎన్నికలు. మొత్తం 17 పార్లమెంట్ సీట్లకు గాను.. భారతీయ జనతా పార్టీకి 8 ఎంపీ సీట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీతో చేరి సమానంగా సీట్లను దక్కించుకుంది. దానినే బలంగా భావిస్తోంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ బీజేపీకి పట్టు దొరకలేదు. చాలా జిల్లాల్లో ఆ పార్టీ ప్రభావం చాలా తక్కువ. ముందుగా దానిని అధిగమించే ప్రయత్నం చేయడం లేదు. అన్నిటికంటే ముఖ్యంగా పార్టీలో సీనియర్ నాయకుల మధ్య విభేదాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. వాటిని సరిదిద్దితే కానీ ఆ పార్టీ గ్రౌండ్ లెవెల్ లో బలోపేతం కాదు. కానీ నేతలు మాత్రం తమ పార్టీ అధికారంలోకి వచ్చేస్తోందని ధీమాతో ఉన్నారు. నాకు హోం మంత్రి పదవి దక్కుతుందని ఒకరు.. డిప్యూటీ సీఎం ఇచ్చేస్తారని మరికొందరు ఇలా లేనిపోని కలలతో గడిపేస్తున్నారు. అయితే బిజెపి హై కమాండ్ సైతం తెలంగాణపై ఆశించిన స్థాయిలో దృష్టి పెట్టలేదని అర్థమవుతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## నేడు బడ్జెట్..

(మొదటి పేజీ తరువాయి)

ఘట్టానికి ముహూర్తం కుదిరింది. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నేడు వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో మధ్యాహ్నం 12 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశ పెడుతారు. శాసన మండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీల ఆశ చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. నిరుడు మార్చి 19న రూ. 3.05 లక్షల కోట్లతో వార్షిక బడ్జెట్‌ను శాసన సభ ముందుంచిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈసారి అంకెల గారడీలు చేస్తారా? అభివృద్ధి, సంక్షేమానికి భారీగా కేటాయిస్తారా? అనేది రేపు మధ్యాహ్నం లోపు తెలియనుంది.

## ప్రభుత్వ విప్ లుగా అద్దంకి, బల్మూరి

(మొదటి పేజీ తరువాయి)

అధికార పార్టీ ఎమ్మెల్సీలు ఎంతో కాలంగా ఉత్కంఠగా ఎదురుచూస్తున్న శాసన మండలి విప్ పదవులను భర్తీ చేసింది. మండలిలో ఇద్దరు ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్‌లను విప్ లుగా నియమించింది. మరోవైపు శాసనసభలోనూ మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు విప్‌లుగా బాధ్యతలు అప్పగించింది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిలకు శాసనసభలో విప్ పదవులు దక్కాయి. ఈ నియామకాలకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. శాసనసభలో ఏదైనా బిల్లుపై ఓటింగ్ జరిగినప్పుడు లేదా ముఖ్యమైన చర్చలు జరిగినప్పుడు అధికార పార్టీ ఎమ్మెల్యేలంతా హాజరయ్యేలా చూడటంలో విప్‌ల పాత్ర కీలకం. ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎవరూ ఓటు వేయకుండా పార్టీ లైన్‌ను అమలు చేయడం వారి ప్రధాన బాధ్యత. బడ్జెట్ సమావేశాలు, ఇతర కీలక సెషన్ల నేపథ్యంలో ఈ నియామకాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రాజకీయంగా అనుభవం ఉన్న నాయకులకు ఈ బాధ్యతలు అప్పగించడం ద్వారా సభలో ప్రభుత్వ పట్టును మరింత బలోపేతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. తాజా నియామకాలపై సదరు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి, పార్టీ అధిష్టానానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## తుది నిర్ణయానికి విజయసాయిరెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, ఆంధ్రప్రదేశ్ బ్యూరో:** విజయసాయిరెడ్డి ఏ పార్టీలో చేరుతారు? సొంత పార్టీ పెట్టుకుంటారా? వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారా? లేకుంటే బీజేపీలోకి వెళ్తారా? పొలిటికల్ వర్గాల్లో ఇదే ఆసక్తికర చర్చ. ఏడాది కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు విజయసాయిరెడ్డి. ఆ పార్టీ సభ్యత్వంతో పాటు ఆ పార్టీ ద్వారా వచ్చిన రాజ్యసభ పదవిని సైతం వదులుకున్నారు. ఇకనుంచి వ్యవసాయం చేసుకుంటానని చెప్పారు. రాజకీయాలకు పూర్తిగా గుడ్ బై చెప్పినట్టేనని తేల్చి చెప్పారు. కానీ ఆ మాట మీద ఉండలేకపోయారు. తరచూ పొలిటికల్ కామెంట్స్ చేస్తూనే ఉన్నారు. మొన్న మధ్యాహ్నం మీడియా ముందుకు వచ్చి మళ్లీ పొలిటికల్ గా యాక్టివ్ అవుతానని తేల్చి చెప్పారు. అప్పటినుంచి విజయసాయిరెడ్డి పొలిటికల్ రీఎంట్రీ పై అనేక కథనాలు వస్తూనే ఉన్నాయి.

**సొంత పార్టీ వర్కౌట్ కాలే..**

ముందుగా తానే ఒక సొంత పార్టీ పెట్టేలా ప్లాన్ చేశారు విజయసాయిరెడ్డి. అయితే అది అంత సులువు కాదు కూడా. పైగా సొంత మీడియాను ఏర్పాటు చేస్తానని కూడా చెప్పారు. అది కూడా అంత సులువు కాదని తేలిపోయింది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనకు పిలుపు వచ్చిందని.. తిరిగి యూటర్న్ తీసుకుంటున్నారని పొలిటికల్ వర్గాల్లో ఒక టాక్ బయటకు వచ్చింది. విజయసాయి రెడ్డి లాంటి నమ్మకస్తుడిని కోల్పోయి జగన్మోహన్ రెడ్డి ఇబ్బందులు పడుతుండడాన్ని సన్నిహితులు గుర్తించారని.. తిరిగి పార్టీలోకి తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డిని సూచించారని వార్తలు వచ్చాయి. కానీ క్షేత్రస్థాయిలో జగన్మోహన్ రెడ్డికి విజయసాయిరెడ్డి దగ్గర అయ్యే అవకాశాలు ఏవి కనిపించలేదు ఈ మధ్యలో.

## రోజాకు వైసీపీలో కష్టమే!

(మొదటి పేజీ తరువాయి)

వైయస్సార్ కాంగ్రెస్ మాజీమంత్రి రోజాకు కొత్త ప్రమాదం ఎదురయింది.. ఆమెను పార్టీ నుంచి సాగనంపుతారు అన్న ప్రచారం నడుస్తోంది. దానికి కారణం లేకపోలేదు. ఆమె తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి షేక్ హ్యాండ్ ఇచ్చారు. సహజంగా ఇది జగన్మోహన్ రెడ్డికి నచ్చదు. ఎందుకంటే రేవంత్ రెడ్డి తన మిత్రుడు కేసీఆర్ కు శత్రువు. ఆపై తన శత్రువు చంద్రబాబుకు సన్నిహితుడు. అటువంటి రేవంత్ తో కరచలనం చేశారు రోజా. అందుకే రోజాకు ముమ్ముందు కష్టాలు తప్పవని స్పష్టం అవుతుంది. ఎందుకంటే గతంలో రేవంత్ ఇచ్చిన విందుకు హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు శంకరగిరి మాన్యాలు పట్టించారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు మాజీ మంత్రి రోజాకు అదే పరిస్థితి వస్తుందన్న టాక్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వినిపిస్తోంది.

**ఢిల్లీలో సీఎం రేవంత్..**

ప్రస్తుతం ఢిల్లీ టూర్ లో ఉన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. ఆయన పార్లమెంటుకు వెళ్లారు ఏదో పనిమీద. ఆ సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీమంత్రి ఆర్కే రోజా ఎదురుపడ్డారు. ఒకప్పుడు ఈ ఇద్దరు టిడిపిలో పనిచేసిన వారే. ఆపై సినీ యాక్టర్. పైగా మహిళా నేత. అందుకే రేవంత్ రెడ్డి చెల్లమ్మ అంటూ పలకరించారు. ఆయనే కాదు కొత్తగా రాజ్యసభకు తెలంగాణ నుంచి ప్రమోట్ అయిన ఏం నరేందర్ రెడ్డి కూడా రోజమ్మ అంటూ పలకరించారు. దీంతో రేవంత్ రెడ్డి తో పాటు నరేందర్ రెడ్డి కి ఆమె షేక్ హ్యాండ్ ఇచ్చారు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆమె బయటకు వెళ్లడమో.. లేకుంటే బలవంతంగా బయటకు పంపడం జరగడం ఖాయమన్న ప్రచారం నడుస్తోంది. 2023లో తెలంగాణకు సీఎం గారు రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఆ సమయంలో ఆయనకు శుభాకాంక్షలు చెప్పలేదు జగన్మోహన్ రెడ్డి. పైగా కొడాలి నాని లాంటి వారు మాకు అవసరం అనుకుంటే సోనియా గాంధీతో మాట్లాడుకుంటాం తప్ప.. రేవంత్ రెడ్డి తో తమకు పని ఏం అన్నట్టు మాట్లాడారు. పైగా రేవంత్ రెడ్డి ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల ఎంపీలకు ఇచ్చిన విందుకు హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులకు తలంటారు జగన్మోహన్ రెడ్డి. ఆ తర్వాత వారికి ఎంపీ సీట్లు కూడా దక్కలేదు. ఇప్పుడు రోజాకు అదే పరిస్థితి వస్తుందన్న టాక్ పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో స్పష్టమైన గీత కనిపిస్తోంది. చంద్రబాబుకు వ్యతిరేకి కెసిఆర్. అందుకే జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకిగా మారిపోయారు రేవంత్ రెడ్డి. ఎందుకంటే చంద్రబాబుకు వ్యతిరేకి కెసిఆర్.. రేవంత్ రెడ్డి సన్నిహితుడు కావడం జగన్మోహన్ రెడ్డికి మింగుడు పడని విషయం.

## రోహిత్‌రెడ్డి ఫాంహౌస్ సీజ్?

ఢిల్లీకి చెందిన నమిత్‌శర్మను పోలీసులు జైలుకు పంపారు. డ్రగ్స్ మూలాలపై దృష్టి పెట్టిన పోలీసులు ఫాంహౌస్ కేంద్రంగా ఏయే రకాల దందాలు కొనసాగుతున్నాయనే విషయాలను వెలికితీస్తున్నారు.మరో వైపు అసైన్డ్ భూమిలో ఉన్న రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌ను సీజ్ చేసేందుకు లేఖ రాస్తామని పోలీసులు ఇప్పటికే రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. శుక్రవారం రెవెన్యూ అధికారులకు లేఖ అందే అవకాశం ఉంది. మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ పార్టీ కేసులో స్టేషన్ బెయిల్ పొందిన నిందితులను సిట్ అధికారులు మూడో రోజు సుదీర్ఘంగా విచారణ చేశారు. స్టేషన్ బెయిల్ పొందిన ఎనిమిది మందిలో ఏపీకి చెందిన ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్ మినహా మిగిలిన ఏడుగురు గురువారం మూడో రోజు విచారణకు హాజరయ్యారు. సిట్ అధికారులు ఉదయం 10నుంచి రాత్రి 9 గంటల వరకు సుమారు 11 గంటల పాటు విచారించారు. డ్రగ్స్ సరఫరా ఎక్కడి నుంచి జరిగింది? ఎవరు సరఫరా చేశారు? రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో ఎంత కాలం నుంచి డ్రగ్స్ పార్టీలు జరుగుతున్నాయి? వీటికి ఎవరిని పిలిచారు? శనివారం జరిగిన డ్రగ్స్ పార్టీలో ప్రధానంగా ఏం చర్చించాలనుకున్నారు? అనే విషయాలను రాబట్టే ప్రయత్నం చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలు, ??రపాంతాలకు చెందిన 11 మంది డ్రగ్స్ పార్టీలో పాల్గొన్నారంటే వీరి మధ్య ఎలాంటి బిజినెస్ డీల్ జరిగిందనే కోణంలో ఆరా తీశారు. ప్రధానంగా డ్రగ్స్ మూలాలపైనే సిట్ అధికారులు దృష్టి పెట్టారు. ఈ కేసులో రిమాండ్‌లో ఉన్న పైలెట్ రోహిత్‌రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్‌శర్మలను కస్టడీకి తీసుకుంటే అసలు విషయాలు బయటకొస్తాయని ఓ అధికారి తెలిపారు. వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌ను రెవెన్యూ అధికారులు సీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొయినాబాద్ మున్సిపాలిటీలోని అజీజ్‌నగర్ రెవెన్యూ సర్వేనంబర్ 177/33లో ఉన్న 3.39 ఎకరాల భూమిలో రోహిత్‌రెడ్డి ఫాంహౌస్ ఉంది.

## రైతు నామ సంవత్సరం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజు చేయడమే లక్ష్యంగా తమ పాలన కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని రైతు నామ సంవత్సరంగా మారుస్తామని వెల్లడించారు. గురువారం రవీంద్రభారతిలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో 70 శాతం కుటుంబాలు వ్యవసాయాధారితంగానే మనుగడ సాగిస్తున్నాయని చెప్పారు. ఈ దృష్ట్యా వ్యవసాయరంగ సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీతో రైతులను రుణ విముక్తులను చేశామని.. రూ. 18 వేల కోట్లను రైతు భరోసా కోసం ఖర్చు చేశామని వివరించారు. ఈ నెల 22న మరో విడత రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నామని ప్రకటించారు. గతంలో రైతులను వేధించిన ధరణి భూతాన్ని పారదోలి భూభారతితో భూ సమస్యలు పరిష్కరించామని గుర్తుచేశారు. ప్రకృతి వైపరీత్యాల విషయంలో ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటోందని సీఎం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఉగాది కొత్త పంచాంగాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పండితులు వేదాశీర్వాదం అందించారు. అనంతరం వేద పండితులు, ఆలయాల్లో సేవలందిస్తున్న కళాకారులను సన్మానించారు.

## ఇంధన వనరులపై దాడులా?

ఇప్పటికే ఒడిదొడుకుల్లో ఉన్న అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌ను ఈ దాడులు మరింతగా దెబ్బ తీస్తాయి"అంటూ ఆందోళన వెలిబుచ్చింది. ఇరాన్‌లోని సౌత్ పార్స్ చమురు క్షేత్రాలపై ఇజ్రాయెల్ దాడి, ప్రతీకారంగా ఖతర్‌లోని ఎల్ఎన్‌జీ క్షేత్రం రస్ లఫాన్‌తో పాటు సౌదీ అరేబియాలో అతి పెద్ద చమురు క్షేత్రమైన ఆరాంకోపైనా ఇరాన్ దాడులు కలకలం రేపడం తెలిసిందే. ఇవి భారత్‌ను తీవ్రంగా కలచివేసినట్టు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. పౌర సదుపాయాలు, ఇంధన వనరులపై దాడులు కూడదని భారత్ ముందునుంచీ చెబుతూనే వస్తోందని గుర్తు చేశారు. వాటికి తక్షణం తెర దించాలని గురువారం మీడియా సమావేశంలో ఆయన సూచించారు. భారత ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో 40 శాతానికి పైగా ఖతర్ నుంచి వస్తుండటం తెలిసిందే. పశ్చిమాసియా తాజా పరిణామా లపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వెలిబుచ్చా రు. ఈ విషయమై పలువురు దేశాధినేతలతో ఆయన వేర్వేరుగా సంభాషించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిఖ్, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, జోర్డాన్ రాజు అబ్దుల్లా--2తో ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియాలో తాజా పరిస్థితులను గురించి వారితో లోతుగా చర్చించారు. ఇంధన వ్యవస్థలపై దాడులు తీవ్రంగా గర్హనీయమన్నారు. ఉద్రిక్తతలకు తక్షణం తెర దించి శాంతి, సుస్థిరత పాదుగొల్పేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. హార్మూజ్ జలసంధి గుండా సురక్షిత నౌకాయాన్ని తక్షణం పునరుద్ధరించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

# రాంరెడ్డిపల్లిలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ లపంగి నర్సింహా

## వేసవి వేళ బాటసారులకు ఊరట



**మర్రిగూడ మార్చ్ 19 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామం నేడు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది.గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా,పాలకవర్గం సభ్యులు సమష్టిగా చేస్తున్న కృషి వల్ల గ్రామం అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తోంది.కేవలం మౌలిక సదుపాయాలకే పరిమితం కాకుండా,ప్రజల కనీస అవసరాల పట్ల సర్పంచ్ చూపిస్తున్న శ్రద్ధ స్థానికులను విశేషంగా ఆకట్టుకుంటోంది. మానవత్వం చాటుకున్న సర్పంచ్ పెరుగుతున్న ఎండల దృష్ట్యా, గ్రామానికి వచ్చే బాటసారులు, ప్రయాణికులు, కూలీల దాహార్తిని తీర్చడానికి సర్పంచ్ నేడు ప్రత్యేకంగా చలివేంద్రాన్ని ప్రారంభించారు.తన సొంత చొరవతో,పాలకవర్గం సహకారంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం బాటసారులకు, ప్రయాణికులకు, గ్రామ ప్రజలకు ఎంతో ఊరటనిస్తోంది.గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,పాలకవర్గ సభ్యుల సహకారంతో రాంరెడ్డిపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని సర్పంచ్ పేర్కొన్నారు.సర్పంచ్ పాలకవర్గం చేస్తున్న ఈ పనులపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇతర గ్రామాలకు వీరు స్ఫూర్తిగా నిలుస్తున్నారని గ్రామ ప్రజలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## శివాజీ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

**పెగడపల్లి మార్చి 19 (ప్రభాత సూర్య) :** నామాపూర్, మ్యాక వెంకయ్య పల్లి రెండు గ్రామాలు సంయుక్తంగా శివాజీ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ను ను నామాపూర్ సర్పంచ్ చిర్ర రజిత– రమణాకర్,మ్యాక వెంకయ్య పల్లె సర్పంచ్ జీల రాకేష్, నామాపూర్ ఉప సర్పంచ్ ఎలగందుల విష్ణు, నామాపూర్ మాజీ సర్పంచ్ ఇనుగండ్ల కర్ణాకర్ రెడ్డి ,ఉప సర్పంచ్ పెద్ది సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోని పోరాడాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ పిలుపు




భువనగిరి, మార్చి 14(ప్రభాత సూర్య): నైజం నియంతృత్వానికి వ్యతిరేకంగా, దోపిడికి , దొర తనానికి, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఎదురునిలిచి పోరాడిన నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారిమని కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మని తెలిపారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాటి దొరల ఆగడాలను అరికట్టాలని మహిళా లోకాన్ని చైతన్యం చేస్తూ బందూక్ పట్టి పోరాడిన గొప్ప వీరనారి మల్లు స్వరాజ్యం గారి పోరాట స్ఫూర్తిని, వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యలపై పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ యండి జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవన్, భువనగిరిలో అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం 4వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల చేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూగతంలో నైజం రజాకార్లు, దొరలు పరిపాలించిన విధంగా దేశంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరిపాలన చేస్తున్నాయని అన్నారు. అవి పేద ప్రజల సంక్షేమం మరచి దేశ వ్యాప్తంగా మతోన్మాద బావ జాలాన్ని పెంచి పోషిస్తు ప్రజల మధ్యన విభజన తెస్తుందని విమర్శించారు. అదేవిధంగా అమెరికా చేస్తున్న యుద్ధం అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసే విధంగా ఉందని దీనిపై దేశ ప్రధాని కనీసం స్పందించక పోవడం ఏమిటని ప్రశ్నించారు. కామ్రేడ్ మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, విబి జి రామ్ జి చట్టాన్ని వ్యతిరేకంగా , విద్యుత్ సమరన బిల్లు, విత్తన చట్టానికి వ్యతిరేకంగా గ్రామ గ్రామాన ప్రజలను సమీకరించి పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు మహేష్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ సిపిఎం భువనగిరి మండల కార్యదర్శివర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి, చిన్నయ్య, ప్రభాకర్ రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో పరా భవ నామ సంవత్సర ఉగాది వేడుకలు

### ఉగాది పచ్చడి పంపిణీ






**మునుగోడు మార్చ్ 19 (ప్రభాత సూర్య):** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు..ఆలయ అర్చకులు బొల్లోజు శ్రీకాంత్ పంచాంగం చదివి వినిపించారు..భక్తులకు ఉగాది పచ్చడి అందజేశారు..గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.గాదరి శరణార్థి,గోలి చెన్నకేశవులు,గోలి మారయ్య, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,ముచ్చపోతుల వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్,ముచ్చపోతుల బాలరాజు,కట్ట నరసింహ,,దాసరి సాయి కుమార్,ముచ్చపోతుల భరత్,గాలి జీవన్,గంగుల కృష్ణయ్య,బొంత లింగస్వామి, శంకర్ , గ్రామస్థులు పాల్గొన్నారు.

## హెల్త్ ఇన్సూరెన్స్ జీవితానికి భరోసా...!!

### ఆరోగ్య బీమా ప్రతి కుటుంబానికి శ్రీరామరక్ష..

### స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.





**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి::** ఆరోగ్య భీమా ప్రతి కుటుంబానికి శ్రీరామరక్ష అని, హెల్త్ ఇన్సూరెన్స్ అందరికీ భరోసా ఇస్తుందని, ఆర్థికపరంగా అప్పుల పాలు కాకుండా చేస్తుందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు గురువారం జిల్లా కేంద్రంలోని మర్రికుంట సమీపంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ అధ్యర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.... హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు ప్రతి ఒక్కరూ వారి కుటుంబ ఆర్థిక రక్షణ కోసం తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కుటుంబానికి ఉందన్నారు. ప్రమాదాలు లేదా తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు హెల్త్ కార్డు ఉన్న కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందనీ అన్నారు. ప్రస్తుతం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ వారు అందిస్తున్న పాలసీలో ఆధునిక చికిత్సలకు మొత్తం పూర్తిస్థాయిలో వాడుకునే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా నూతనంగా వివాహం చేసుకున్న వారికి డెలివరీ ఖర్చులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. అనారోగ్యం, ప్రమాదం ప్రతి ఒక్క మనిషి జీవితంలో సర్వసాధారణం అని అందుకే ఆరోగ్య భీమా అందరికీ అందుబాటులో కుటుంబ మొత్తానికి సౌకర్యాన్ని కలిగిస్తుందని చెప్పారు. ఈ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ సేల్స్ మేనేజర్ రాజు రెడ్డి, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ బొల్లమోని రమేష్ , సీనియర్ అడ్వైజర్ రవికుమార్ , సిబ్బంది కార్తీక్, మానస, సంధ్య, వారి కుటుంబ సభ్యులు, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సేల్స్ ఆఫీసర్స్, పలువురు పాల్గొన్నారు. ఎమ్మెల్యేతో పాటు నాయకులు కౌన్సిలర్ శరవంద, మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ,లక్కాకుల సతీష్, ఎస్ ఎల్ ఎన్ రమేష్, జయప్రకాష్, పాండు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు....

**ఆలేరు, మార్చి 19, ప్రభాత సూర్య:** శ్రీ పరాభవ నామ ఉగాది నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్‌పేట గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు నూతన దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు గ్రామాలు, పట్టణాలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని, వారు సమాజానికి ఎంతో విలువైన సేవ అందిస్తున్నారని తెలిపారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులు నిజంగా గొప్ప సేవకులు, సమాజానికి దేవతలతో సమానమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్,కుండే సంపత్, సంగి మైసయ్య, కుళ్ళ సిద్దులు, రాంనర్సయ్య, సాయిలు, భాస్కర్,వట్టిపల్లి లక్ష్మణ్, పల్లె మహేష్, ఉతా పవన్, వినయ్, సిద్దార, తదితరులు పాల్గొన్నారు.



## శిల్పారామంలో ఉగాది పండుగ వేడుకలు....

మాదాపూర్ ప్రభాత సూర్య : శిల్పారామం మాదాపూర్ లో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ పురస్కరించుకొని శిల్పారామం ఆవరణ లో సంపాదకులు, జ్యోతిష్యులు ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ ఆచార్యులు సాగి కమలాకర శర్మ చే పంచాంగ పఠనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పరాభవ నామ సంవత్సరం లో భారతదేశం కి ఎలా ఉంటుంది, నవనాయక ఫలములు, పుష్కరాలు, ద్వాదశ రాశుల సంవత్సర ఫలితములు గురించి వివరముగా తెలియశారు . డాక్టర్ బిందు అభినయ శిష్య బృందం చే "ఉగాది వైభవం " కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శించారు. అనురాధ, కీర్తన, లక్ష్మి ప్రసన్న, గార్గేయి, యామిని, వైష్ణవి, దీక్షిత, కళ్యాణి, శ్యామల మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## తుర్కపల్లి రక్షకభట నిలయం లో ఉగాది పచ్చడి తయారు చేసి సేవించిన పొలిసులు

**తుర్కపల్లి మార్చ్ 19 ప్రభాత సూర్య:**తుర్కపల్లి మండలంలోని రక్షకభట నిలయంలో పోలీసు అధికారులు నిత్యం శాంతి భద్రత పర్యవేక్షణ లో బిజీ గా ఉండే పొలిసులు ఈరోజు పోలీస్ స్టేషన్ లో షడ్రుచుల తో పచ్చడి తయారు చేసి ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకొని, ఉగాది పచ్చడి సేవించి, తుర్కపల్లి మండల ప్రజలు ఆనందం గా ఉండాలని తెలియజేశారు.







## ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన కురుమ సంఘం ఉగాది వేడుకలు......

**ఆలేరు మార్చి 19. ప్రభత సూర్య :** ఆలేరు మున్సిపాలిటీ లో గురువారం రోజున స్వస్తి శ్రీ పరభావ నామ నూతన తెలుగు సంవత్సరము ఉగాది సందర్భంగా బీరప్ప మహంకాళి టెంపుల్ ఆవరణలో కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం కురుమ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకల ఘనంగా జరిగాయి. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్, కౌన్సిలర్లు మల్లెల సరిత శ్రీకాంత్ ,జూకంటి సంపత్, పెద్ద కురుమ ఎగ్గిడి శ్రీనివాస్ కురుమ, కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్ పేటలో ఘనంగా ఉగాది వేడుకలు....



**ఆలేరు, మార్చి 19 ప్రభాత సూర్య:** ఆలేరు మండలం బహదూర్‌పేట గ్రామంలో శ్రీ పరాభవ నామ నూతన సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన ఏర్పడిన పెద్ద కురుమ వస్పరి స్వామి, పూజారి కుళ్ళ సిద్దులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం బీరప్ప గుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు తమ మొక్కులు చెల్లించుకొని నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరాభవతి అహంకారమ్ ఇతి పరాభవ అంటే అహంకారాన్ని అణచివేసేది అని అర్థమని తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రతి ఒక్కరికీ శు భాలు కలిగించాలని, పరాభవాల్లో కూడా భావాలను వెతుక్కుంటూ, పరుల భావాలతో ఏకీభవిస్తూ జీవించాలని సూచించారు. మనిషిలోని స్వార్థం, గర్వం జయించి ఇహలోకంలోనూ పరలోకంలోనూ ఉన్నత స్థితికి చేరాలని ఆకాంక్షించారు. అలాగే ప్రతి ఒక్కరి జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కురుమ సంఘము అధ్యక్షులు కుళ్ళ చంద్ర శేఖర్,వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, వట్టిపల్లి శ్రీనివాస్, మాజి పెద్ద కురుమ వస్పరి అయిలయ్య,మాజి అధ్యక్షులు బీదని కొమ్మురయ్య, కర్రే సత్తయ్య, కుళ్ళ బిక్షపతి, బర్మ శేఖర్, కుళ్ళ వెంకటేష్, వట్టిపల్లి రాజు, సిద్దిరాజు, వెంకటేష్,కర్రే భాస్కర్, వస్పరి బాలయ్య,వట్టిపల్లి లక్ష్మణ్, కుళ్ళ సిద్దులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉగాది కవిసమ్మేళనం

### ఉగాది విశిష్టతను వివరించిన కవులు



**మిర్యాలగూడ , మార్చి 19:- (ప్రభాత సూర్య):** శ్రీపరాభవనామ తెలుగు సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో కవి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఉగాది పచ్చడిని వచ్చిన వారికి అందించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మాజీ నాయకులు జగదీష్చంద్ర, పి.సత్యనారాయణరావు, రమణారెడ్డిలు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో బ్రతికే అవకాశం ఉంటుందని పండుగలు చాటి చెప్తాయన్నారు. దేశంలో కొన్ని మతతత్వ శక్తులు మతాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలను విభజించే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారికి యువత బుద్ధి చెప్పాలన్నారు. అంతర్జాతీయంగా సామ్రాజ్యవాద శక్తులు ప్రపంచాన్ని శాసించాలని చూస్తున్నాయని వారి ప్రయత్నాలను ఎండగట్టాలన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసచారి మాట్లాడుతూ తమ సంఘం సర్వమత క్షేమాన్ని కోరుతుందని అందుకే రంజాన్ కాని, క్రిస్మస్ పర్వదినాల సందర్భంగా ఆయా మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ కార్యాలయంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

**ప్రపంచ శాంతి ని కోరుతూ గళం విప్పిన కవులు...**

ఉగాది పండుగ సందర్భంగా యుటిఎఫ్ కార్యాలయంలో కవి సమ్మేళనం జరిగింది. పాల్గొన్న 20 మంది కవులు తమ కవితల ద్వారా ప్రపంచ శాంతిని కోరుతూ గళం విప్పారు. ప్రపంచం ముందున్న సవాళ్లను ప్రతి సవాళ్లను సామ్రాజ్యవాదంపై కవితలను వినిపించారు. అమెరికన్ సామ్రాజ్యవాదం ఇతర దేశాలపై జరుపుతున్న దాడులపై కవులు ఉద్వేగపూరితంగా కవిత లల్లినారు. కవులు పులి కృష్ణమూర్తి, జయరాజు, కట్ట మధుసూదన్, పాల్వాయి శ్రీనివాస్, పాషారజియా, మరికొంతమంది కవులు, యుటిఎఫ్ నాయకులు శ్రీనివాస్, రెడ్డి, అడావత్ చిన్న వెంకన్న, వేదశ్రీలు పాల్గొన్నారు.

# కాయ్ రాజా కాయ్

# లొల్లి కాంగ్రెస్ పార్టీ మీద అపనిందలు



**ప్రభాత సూర్య చండూర్....:** ఈనెల 15 ఆదివారం రోజు చండూరు మున్సిపాలిటీ పరిధిలో కష్టాలు ఎక్స్ రోడ్డు వద్ద కొంతమంది వ్యక్తులు గొడవలతో భయభయాంతులకు గురి చేశారు వారందరూ కూడా గొడవ పడడానికి కారణం చండూరు మండల పరిధిలోని తుమ్మలపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ పరిధిలో కాయ్ రాజా కాయ్ అని ఆటలు ఆడి గొడవ పడడం జరిగింది ఈ విషయంలో 16 మందిపై పోలీసులు వారు కేసు నమోదు చేశారు కోర్టులో రిమాండ్ చేశారు ఈరోజు ప్రెస్ మీట్ లో చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు కోమటిరెడ్డి బ్రదర్స్ పై కోడి బ్రదర్స్ పై విచక్షణాయుతమైన మాటలు మాట్లాడారు ఈ విషయంపై మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు స్పందిస్తూ వారు మాట్లాడారు కాంగ్రెస్ వేసిన అపనిందనను వెనకకు తీసుకోవాలని కచ్చితంగా క్షమాపణ చెప్పాలని వారు మాట్లాడారు కాంగ్రెస్ అంటే గూండాలు కాదు పనిచేసే వ్యక్తులమని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ నిబద్ధతగల వ్యక్తులమని ఒకటే మాటపై ఉంటామని మేము పనిచేసే వాళ్ళమే కానీ సేవకు మాత్రమే మేము పాత్రులమని వారు పేర్కొన్నారు మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు మాట్లాడుతూ కోడి బ్రదర్స్ ని గాని బిజెపి వాళ్లు మమ్మల్ని బ్లాక్మెయిల్ చేయాలని చూస్తున్నారు వారు మాట్లాడే మాటలకు వారు చెప్పే సందర్భంగా కూడా లేదని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేయాలని వీళ్ళది ఉందని బిజెపి, బిఆర్ఎస్, అక్రమ సంబంధం పెట్టుకొని వారు కొత్త సంసారం చేస్తున్నారని వారు మాట్లాడారు రాజగోపాల్ రెడ్డి వారి అనడానికి కూడా వీళ్లకు అర్హత లేదని ఎంతోమంది పేదలకు కంటి ఆపరేషన్లు గానీ అదేవిధంగా ప్రతి ఒక వ్యక్తికి అవసరం ఉంటే నేనున్నా అనే వచ్చే వ్యక్తి గాని రాజకీయాలు సంపాదన కోసం రాలేదు ప్రజల మనిషి ఆయన ప్రజలే ఆయన బలం ప్రజాబలమే ఆయన బలం డబ్బుల కోసం ఆశించే వ్యక్తి కాదు పేదల కోసం ఆశించే వ్యక్తి ప్రజల కోసం ఆలోచించే వ్యక్తి 30 సంవత్సరాలుగా మా కోడి బ్రదర్స్ రాజకీయాల్లో ఉన్నామని ప్రజలకు సేవ చేయడానికి ఉన్నాం మేము అందరికీ సేవ చేసే వ్యక్తుల ఈ గొడవలకు మాకు సంబంధం ఎస్సీ వ్యక్తిని కొట్టి ఇబ్బంది పెట్టిన కూడా పోలీసులు కేసులు నమోదు చేయలేదు మేము పోలీసుల దృష్టికి తీసుకెళ్లాం ఈ విషయంలో బండి సంజయ్ బిజెపిని కూడా బెదిరించి కేసు ఫైల్ కాకుండా చేశారు వారందరికీ కూడా మేము ఒకటే చెబుతున్నాము కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీకి భయపడేది లేదు.. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, చండూర్ మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు, మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధర్మేందర్, కాంగ్రెస్ సేవాదళ్ చండూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు నల్ల సత్యనారాయణ తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మొగుదాల దశరథ తదితరులు పాల్గొన్నారు

## ఉగాది పండుగ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ మార్చి 19 :-( ప్రభాత సూర్య) :** ఉగాది పండుగ సందర్భంగా దామరచర్ల మండలం గణేష్ పాడు, మిర్యాలగూడ మండలం సీత్యా తండా గ్రామపంచాయతీ, దీరావత్ తండాలలో లబ్ధిదారుల నూతన ఇందిరమ్మ ఇళ్లను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వశీ రేవంత్ రెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చామన్నారు. త్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో, నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి. స్కైల్యాబ్ నాయక్, గాలం శ్రీనివాస్, డి.రవితేజ, డీసీసీ ప్రధాన కార్యదర్శి కె.నాగునాయక్, అంజారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్గొండ టీఎన్జీవో భవన్లో సియాన్ యూత్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ యూత్

### రిట్రీట్- స్పీకర్ పాస్టర్ కిరణ్ పాల్



**నల్గొండ ప్రభాత సూర్య:** యువత ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలని పాస్టర్ కిరణ్ పాల్ పిలుపు క్రైస్తవ మార్గం శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వానికి నిదర్శనం ప్రపంచ శాంతి కోసం క్రైస్తవులు ముందుండాలని సూచన దేశ అభ్యున్నతి కోసం విద్య, ప్రేమ పంచాలని యువతకు పిలుపు సమాజంలో సమానత్వం కోసం కృషి చేయాలని సందేశం దైవ సందేశంతో ఆకట్టుకున్న కిరణ్ పాల్ ఆరాధన, పాటలతో ఉత్సాహంగా సాగిన కార్యక్రమం పాస్టర్ కిరణ్ పాల్‌కు సియాన్ యూత్ ఘన సన్మానం ఈ కార్యక్రమంలో సియాన్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్,వడ్డే జాకబ్ రోషన్,టి. ప్రవీణ్ కుమార్,జర్నలిస్టు ప్రేమ్ కుమార్, సాగర్ జాన్, సుమన్ రమన్,అఖిల్, నోయెల్, శ్రీకాంత్,సల్మాన్ రాజ్, స్టీఫెన్ పాల్,సంపత్, గోపి, జాన్, జయరాజ్,జైసన్, పాస్టర్ జీవన్, మోసెస్,సియాన్ వుమెన్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎండి జైనుద్దీన్ జిల్లా కార్యదర్శిగా -- ఎంఎస్ విజయ్ కుమార్ డీసీసీ జనరల్ సెక్రటరీగా నియామకం





**ఆలేరు మార్చి 19 ప్రభాత సూర్య.:** యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కీలక పదవుల్లో కొత్త నియామకాలు జరిగాయి. ఆలేరు పట్టణానికి చెందిన ఎండి జైనుద్దీన్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించగా మరియు సీనియర్ నాయకుడు ఎంఎస్ విజయ్ కుమార్‌ను జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇద్దరికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నియామకాల పట్ల సంతోషం వ్యక్తం చేసిన ఎండి జైనుద్దీన్, ఎంఎస్ విజయ్ కుమార్‌లు తమపై నమ్మకం ఉంచిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇకపై పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# ఈద్ ముబారక్

### అందరినీ ఆ అల్లాహ్ చల్లంగా చూడాలి

### మీ పిల్లలు చదువుల్లో నిర్లక్ష్యం చేయకండి

### ముస్లిం సోదర సోదరీ మణులకు విజేత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్స్ పంపిణీ

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** రంజాన్ పండుగను పురస్కరించుకొని మీ అందరికీ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపు తున్నానని విజేత ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ వేల్పుల విజేత అన్నారు. గురువారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ పాండురంగాపురంలో జర్నలిస్ట్ జానిపాషా నివాసంలో విజేత ఫౌండేషన్ మహమ్మద్ యూసుఫ్ (ఎన్ఆర్ఐ ఒమన్ ) ఫరేజ్ అహ్మద్ షరీఫ్ ఎన్ఆర్ఐ (గట్టయ్య సెంటర్ ) ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ కిట్స్ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వేల్పుల విజేత మాట్లాడుతూ 30 రోజుల కఠోర ఉపవాస దీక్షల అనంతరం ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను ఆనందోత్సవాల మధ్య మీరంతా జరుపుకోవాలని ఆ అల్లాహ్ అందరినీ చల్లగా చూడాలని ఆమె ఆకాంక్షించారు. మానవుని దయనందిత జీవితంలో కష్టసుఖాలు తథ్యమని కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కొని తాము ఎంచుకున్న రంగాలలో ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో భర్త వేతనంతో




కుటుంబం గడవటం కష్టతరంగా మారిన నేపద్యంలో మహిళలు కూడా ఉద్యోగ ఉపాధి రంగాలలో రాణించే విధంగా ముందుకు సాగాలని ఆమె అన్నారు అదేవిధంగా మీ పిల్లల విద్య అంశంలో ఎక్కడా రాజీ పడొద్దని ప్రభుత్వ అవకాశాలను వినియోగించుకోవాలని ఉన్నత చదువులు చదివించుకుంటేనే మీ పిల్లల భవిష్యత్తుతో పాటు మీకు వారు ఆసరాగా నిలుస్తారని పేర్కొన్నారు. ఫరేజ్ అహ్మద్ షరీఫ్ ( ఎన్ఆర్ఐ ) తరుపున పవిత్ర రంజాన్ సందర్భం లో పేదలకు రంజాన్ తోఫా ( కిట్స్ ) ను అందజేశారు. అందరు సుఖశాంతులతో ఉండాలని పరస్పర సోదర భావంతో అందరు కలిసి మెలిసి ఉండాలని సమాజ శాంతి కోసం తోడ్పాడాలని పేర్కొన్నారు. తొలుత ముస్లిం సోదర సోదరీమణులకు విజేత ఫౌండేషన్ ఫరేజ్ అహ్మద్ షరీఫ్ మహమ్మద్ యూసుఫ్ ఎన్ఆర్ఐ ఒమన్ (గట్టయ్య సెంటర్ ) ల ఆధ్వర్యంలో 120 మందికి రంజాన్ కిట్స్ లను పంపిణీ చేశారు. అనంతరం ఆమె పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు షేక్ జానీ పాషా నాగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తక్కల్ల జయశ్రీ రజకపై దాడి ... పోలీసులకు ఫిర్యాదు... కేసు నమోదు

### ఎప్పటికప్పుడు ఫోన్లో పరిస్థితిని అడిగి తెలుసుకున్న రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

### ఆసిఫాబాద్ రజక సంఘ విజయం రాష్ట్ర రజకులకు ఒక స్ఫూర్తి

**ఆసిఫాబాద్, మార్చి 19(ప్రభాత సూర్య):** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలో రజక కులానికి చెందిన కలావతి,తక్కల్ల జయశ్రీ రజక భర్త హరీష్ కసాబ్వాడిలో నివాసం ఉంటూ కాలనీలో ఉండే పోచమ్మ తల్లి ఆలయాన్ని నిత్యం శుభ్రపరుస్తూ ఉండేది . దినచర్యగా మంగళవారం ఆలయాన్ని శుభ్రపరిచే క్రమంలో అక్కడే నివాసం ఉండే కాపు సామాజిక వర్గానికి చెందిన జయశ్రీ - శ్రీనివాస్ , పవన్ ఆలయానికి పూజ చేయడానికి వచ్చి శుభ్రపరిచే రజక కులస్తురాలైన తక్కల్ల కలావతి,తక్కల్ల జయశ్రీని అసభ్య పదజాలంతో దూషిస్తూ అవమానించడమే కాకుండా ఊడ్చే చీపురుతో కుడి కాలిపై కొట్టి గాయపరిచింది అక్కడితో ఆగకుండా కాపు పవన్ అనే వ్యక్తి పిప్పిరి శిరీషల కాలర్ పట్టుకుని దురుసుగా ప్రవర్తించి కులం పేరుతో అవమానించడమే కాకుండా వారిపై చెప్పులు విసిరి అవమానించిన విషయం వేములవాడ రాజేష్, కొంద్ర రాజేందర్ ద్వారా దాడి జరిగిన రాత్రి 11 గం.లకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కు తెలియజేయగా అన్ని విధాలుగా ఆసిఫాబాద్ రజక సంఘానికి అండగా



ఉంటామని గోపి రజక హామీ ఇచ్చారు. నిందితురాలు కాపు జయశ్రీ - శ్రీనివాస్ ,పవన్ లపై కేసు పెట్టాలని బుధవారం ఆసిఫాబాద్ రజక కుల సంఘం బంద్ కు పిలుపిచ్చి పోలీసు స్టేషన్ కు ర్యాలీగా చేరుకొని నిందితులపై కేసు నమోదు చేయాలని కోరగా సీఐ పి.బాలాజీ సంఘటన స్థలానికి వెళ్లి విచారించి వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగింది. కలిసికట్టుగా పోరాటం చేయడం చేత నిందితులపై కేసు నమోదు చేయగలిగారు కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా రజక కులస్తులు ఐక్యమత్యంగా ఉండాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కులస్తులను కోరారు.



## మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం ఉగాది పంచాంగాల పంపిణీ..

### వంగపల్లి అంజయ్య స్వామి శుభాకాంక్షలు

**ఆలేరు, మార్చి 19 (ప్రభాత సూర్య):** ఉగాది పండుగ సందర్భంగా ఆలేరు పట్టణంలో మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ ను ఘన సన్మానం నిర్వహించి ఉగాది పంచాంగాన్ని అందజేసిన ఇంటర్నేషనల్ వైశ్య ధార్మిక పరిషత్ చైర్మన్, డాక్టర్ వంగపల్లి అంజయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినం ప్రతి కుటుంబంలో సంతోషం, శ్రేయస్సు, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా సమాజానికి మరింత సేవ చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఉగాది పండుగ కొత్త ఆరంభాలకు సంకేతమని, ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు.

## రైతులకు సమాచారం ఇవ్వకుండా రైతు భూమిలో సరి హద్దురాళ్ళు

**గట్టుప్పల్ ప్రభాత సూర్య మార్చి 19:** నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో రైతు పెట్టుగల లింగస్వామి తండ్రి భీమయ్య ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ రైతులకు సమాచారం ఇవ్వకుండా రైతుల భూమిలో హద్దురాలు నాటిన ఘటన నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో చోటుచేసుకుంది. 1990లో అప్పటి టిడిపి గవర్నమెంట్ గ్రామంలోని గట్టుప్పల్ రోడ్డు వెంట ఉన్న సర్వేనెంబర్ 56,57 లో ఇండ్ల స్థలాల కోసం ఆరు ఎకరాల భూమిని కేటాయించింది. అయితే రెవెన్యూ అధికారుల తప్పిదం వల్ల సర్వే నెంబర్ 55 లో పొజిషన్ చూపించారు. (కానీ 55 సర్వే నెంబర్ లో భూ రికార్డుల ప్రకారం రెండు ఎకరాల 36 గుంటలు మాత్రమే ఉంది). కానీ దాని వైశాల్యం 15 ఎకరాలు ఉంది సర్వే.383దాని వైశాల్యం.రెండు ఎకరాల 36 గుంటలు. ఉంటే 15 ఎకరాల 10 గుంటలు రిజిస్ట్రేషన్ చేయబడింది.అప్పటినుండి ఈ వివాదం ఇలానే కొనసాగుతూ వస్తుంది.ఎమ్మార్వో దృష్టికి.సర్వే నెంబర్లు సరిచేసి జరిగిన పొరపాటును సరిదిద్దమని రైతులందరూ కలిసి ఎమ్మార్వో మరియు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్తే ఇది మా పరిధిలో అంశం కాదని జిల్లా కలెక్టర్ దీనికి పరిష్కారం చెబుతారని తెలిపారు. ఇది ఇట్లా ఉండగానే లినాడు మా పరిధిలో లేదు అన్న ఎమ్మార్వో నేడు దౌర్జన్యంగా రైతు భూమిలో చొరబడి రైతుకు సమాచారం ఇవ్వకుండా తను హద్దురాళ్ళు నాటించడం చట్ట విరుద్ధంగా మరియు అన్యాయం.అమాయక రైతుల పొట్ట కొడుతున్న మండల రెవిన్యూ అధికారులు అనితెలిపారు





## పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు- డాక్టర్ కేశవులు ముదిరాజ్

**నల్గొండ ప్రభాత సూర్య:** నూతన తెలుగు సంవత్సరము ను పురస్కరించుకుని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ జిల్లా, రాష్ట్ర, ప్రజలందరికీ, సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ నాయకులకు, సభ్యులకు పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయన నల్లగొండలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. ఈ పరాభవ నామ సంవత్సరం లో అందరికీ మంచి జరగాలని, అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు కాంగ్రెస్ నాయకులు..



**ఆలేరు మార్చి 19 ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యుడు, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీర్ల ఐలయ్యకు ఉగాది పర్వదినం సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ వెల్లువెత్తింది. ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారితో సందడి నెలకొనగా, పూల గుచ్చాలు అందజేస్తూ తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. బీర్ల ఐలయ్య ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, కొత్త సంవత్సరం శాంతి, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు కౌన్సిలర్లు జూకంటి సంపత్, పస్తం ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెస్ విజయకుమార్, భాస్కర్ ,ముదికొండ శ్రీకాంత్, జెట్ట సిద్దులు, ఎండి సలీం, మల్లెల శ్రీకాంత్, ఆలేటి అనిల్, దూడల రాజేందర్ గౌడ్, మార్క్ తాళ్లపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సశీస్థాన్ నారాయణపురం, మార్చి 19(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సశీస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు..ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ పంతులు, హరి పంతులు పంచాంగం చదివి వినిపించారు..భక్తులకు ఉగాది పచ్చడి అందజేశారు...,ఈ పూజ కార్యక్రమం రామలింగేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షుడు వడ్డేపల్లి రాములు సాగర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, వార్డు నెంబర్లు, మందుగుల బాలకృష్ణ, పందుల యాదగిరి గౌడ్, బల్గురి శివ, చిలువేరు రమాదేవి శంకర్, కట్ల వనజ భాస్కర చారి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు మోగుదాల సత్తయ్య గౌడ్, పాలకూర గిరి గౌడ్, సతీష్ గౌడ్, ఉప్పల రాజయ్య, జక్కల యాదయ్య, చిలువేరు అంజయ్య, ఉప్పల కృష్ణ, నీళ్ల ముత్యాలు, యాదయ్య, సూర రాజయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, కరోబార్ పున్నం యాదగిరి, గునిగంటి రాజు గౌడ్, బద్దుల మురళి యాదవ్, మారగోని శంకర్ గౌడ్,బానోతు కిరణ్, ఎర్రోళ్ల లింగస్వామి, రెవన పెల్లి గోపాల్, రిపోర్టర్ సింగం కృష్ణ, పెద్దగోనిగిరి గౌడ్, కొశీశెట్టి ప్రవీణ్ గుజ్జుల మునయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు ప్రవీణ్ పాల్గొన్నారు.





## మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్‌కు ఉగాది శుభాకాంక్షలు...

**ఆలేరు మార్చి 19 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలి పరిధిలో ఉగాది పర్వదిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదికొండ శ్రీకాంత్, ఎమ్మెస్ విజయ్ కుమార్ , ఆలేటి అనిల్, దూడల రాజేందర్ గౌడ్, తాళ్లపల్లి మహేష్తదితరులు పాల్గొన్నారు

## బిలాల్ మసీదులో ఇఫ్తార్ విందు

### ముస్లిం సోదరులతో కలిసి ఉపవాసం విరమించిన మంత్రి వివేక్

### మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**రామకృష్ణాపూర్ మార్చి 19 (క్రైమ్ మిర్రర్) :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఏ-జోన్ బిలాల్ మసీదులో గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందు ఆరగించి ఉపవాస దీక్షను విరమించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సోదరభావానికి, క్రమశిక్షణకు ప్రతీక అని కొనియాడారు.అందరూ కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. మైనారిటీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, వారి అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మసీదు కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పంచాంగ శ్రవణం

### గణేష్ ఆలయంలో ఉగాది వేడుకలు

### పాల్గొన్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**రామకృష్ణాపూర్,19 ప్రభాత సూర్య: :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రామకృష్ణాపూర్‌లోని గణేష్ టెంపుల్‌లో గురువారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆలయంలో స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'పంచాంగ శ్రవణం' కార్యక్రమంలో పాల్గొని పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలుగు నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ రఘునాథ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ పల్లె రాజు, 20వ వార్డు కౌన్సిలర్ కూతురు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఉగాది వేడుకల సందర్భంగా స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## నేడు నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గాన్నికి దుర్గామాత ఆలయం కమిటీ ఆధ్వర్యంలో సన్మానం.. కొలుపుల హరినాథ్..

**ఆలేరు మార్చి 19 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ లో నూతనంగా ఎన్నికైన మున్సిపాలిటీ పాలకవర్గం చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ సభ్యులకు అమ్మవారి సమక్షంలో పూజారి రంగన్న పంతులు ఆధ్వర్యంలో ఘనంగా ఆశీర్వాచనము ఉంటుందని కావున ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్ తెలిపారు



# అమీన్‌పూర్‌లో వైభవంగా ఉగాది వేడుకలు

### పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





**అమీన్‌పూర్, మార్చి 19,నినాదం:** మండలం లోని తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అమీన్‌పూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం మరియు శ్రీ దుర్గ భవాని మాత సహిత శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలతో కలిసి ఆయన స్థానిక ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

**భక్తిశ్రద్ధలతో పంచాంగ శ్రవణం**

పూజా కార్యక్రమాల అనంతరం, హనుమాన్ దేవాలయ అర్చకులు నూతన సంవత్సర పంచాంగ ఫలితాలను వివరించారు. ఆదాయ వ్యయాలు: ఈ ఏడాది ప్రజల రాబడి, ఖర్చుల వివరాలను, గ్రహ గతులను పంతులు వివరించారు.రాజపూజ్యం – అవమానం: సమాజంలో జరగబోయే పరిణామాలు, వర్షపాతం, వ్యవసాయాభివృద్ధి గురించి పండితులు తెలిపిన వివరాలను పాండురంగారెడ్డి, గ్రామ పెద్దలు ఆసక్తిగా విన్నారు. గ్రామ క్షేమం: అమీన్‌పూర్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. "ప్రకృతిలో వచ్చే మార్పులకు చిహ్నమైన ఉగాది పండుగను మన గ్రామ పెద్దలతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉంది. పండితులు చెప్పిన పంచాంగం ప్రకారం ఈ ఏడాది అందరికీ మేలు జరగాలని కోరుకుంటు,అమీన్‌పూర్ ప్రజల జీవితాల్లో ఈ నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలి," అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరి చంద్రకళ గోపాల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు,సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి,తలారి యాదగిరి, తుమ్మల విష్ణువర్ధన్ రెడ్డి, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల ప్రతాపరెడ్డి,నల్ల మాధవ్ రెడ్డి,నల్ల గోవర్ధన్ రెడ్డి,ధాకనోల రాజేశ్వర్ రెడ్డి, తమ్మల్లి శ్రీనివాస్,సుంకరి జ్ఞానేశ్వర్, తుమ్మల దేవేందర్ రెడ్డి,పల్లె వెంకటేష్,అమీన్‌పూర్ గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పటాన్చెరులో పంచాంగ శ్రవణం





**పటాన్చెరు, మార్చి 19,ప్రభాత సూర్య :** మండలం లోని శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరులో ఘనంగా పంచాంగ శ్రవణం హాజరైన ప్రజా ప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు తెలుగు ప్రజల తొలి పండుగ ఉగాది శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో నూతన కాంతి వెలుగులు నింపాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభిలాషించారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు రాశి ఫలాలను వివరించారు. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సరం విజయాలు, అష్ట ఐశ్వర్యాలు కలిగించి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలందరికీ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**దేవాలయాల సందర్శన..**

ఉగాది పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీరామనవమి కళ్యాణ పత్రిక రూపకల్పన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈనెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు శ్రీరామనవమి కళ్యాణ ఉత్సవాలు నిర్వహించబో తున్నట్లు తెలిపారు. భక్తులందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాలను దిగ్విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పట్టణ పుర ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు

## పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.

### ఐ వి ఆర్ ఎస్ కాల్స్ సంతృప్తి స్థాయిని పెంచాలి

### జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్

ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు ), మర్చి : జిల్లాలో జరుగుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందే వినతులపై అధికారులు అత్యంత వేగంగా స్పందించి, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్ రెండు జిల్లాల అధికారులకు ఆదేశించారు.బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుండి అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారుపి.జి.ఆర్.ఎస్ (PGRS) పరిష్కారంలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఇచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకూడదని, గడువులోగా వాటిని పరిష్కరించి సంబంధిత అర్జీదారులకు గడువు లోపు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. అలా అందించినప్పుడు ఐ.వి.ఆర్.ఎస్ (IVRS) కాల్స్‌పై అవగాహన ప్రభుత్వ సేవలు మరియు పథకాలపై ప్రజలకు మంచి అభిప్రాయాం ఉంటుందని, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు నిర్ణిత గడువులోపు సమస్యను పరిష్కరించకపోతే, ప్రజల నుండి నెగిటివ్ ఫీడ్బ్యాక్ మాత్రమే వస్తుందని తెలిపారు. ప్రజాభిప్రాయంను సేకరించేందుకు వచ్చే ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ ప్రాధాన్యతను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలి. దీనిపై క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.క్షేత్రస్థాయి పర్యవేక్షణ అల్లూరి మరియు పోలవరం జిల్లాల పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారులు,సంబంధిత శాఖల ఉన్నతాధికారులు గ్రామాల్లో స్థాయిలో జరుగుతున్న రోడ్లు,మంచినీటి సదుపాయం,గృహ నిర్మాణ పనులు నిస్వార్థంతో గడువులోపు పనిచేసినప్పుడు ప్రజలలో సంతృప్తి కలుగుతుందని తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికి సేకరించే తడి పొడి చెత్తలా సేకరణ, శానిటేషన్ పనులపై పంచాయతీ అధికారుల పర్యవేక్షణతో పాటు, క్లాక్ మిత్రుల పనితీరుపై పర్యవేక్షణ తప్పనిసరి అని పిఓపిఆర్డి, పంచాయతీ సెక్రెటరీ సూచించారు.



## పటాన్చెరు పంచాంగ శ్రవణం లో బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు మాద్రి పృథ్వీరాజ్.

**పటాన్చెరు,మార్చి 19,ప్రభాత సూర్య :** మండలం లోని పంచాంగ శ్రవణం–సంప్రదాయానికి సాక్ష్యం, సంస్కృతికి సంబరం. పటాన్చెరు పట్టణంలో చైతన్యనగర్ హనుమాన్ మందిరంలో దేవాలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరియు. బి. ఆర్. ఎస్.పార్టీ నాయకులు మాద్రి దేవేందర్ రాజు తో కలిసి బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని ఆశీస్సులు పొందారు.మన సంప్రదాయాలను కాపాడటం భవిష్యత్తుకు మార్గదర్శకం.ఈ కార్యక్రమం లో స్థానిక పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

**పటాన్చెరు, మార్చి 19,ప్రభాత సూర్య :** మండలం లోని శ్రీరామ నవమి ఉత్సవాల తేదీల ఖరారు మరియు నిర్వహణ కొరకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం. పాల్గొన్న పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.ఈ రోజు తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రానున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను రాయించేందుకు పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,



పలువురు నాయకులు పాల్గొన్నారు. ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు వేద పండితులు, పట్టణ కుల సంఘాల పెద్దలతో నిశ్చయించి 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు జరిగే శ్రీ రామనవమి ఉత్సవాల కొరకు ఈ రోజు వేద పండితుల చేత ఆహ్వాన పత్రికను రాయించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్చెరువు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఉగాది పర్వదిన సందర్భంగా ప్రజలందరికీ శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ ,జేఏసీ అశోక్ ,ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ గుండమ్మల రాజు ,కర్నె లక్ష్మయ్య, పృథ్వీరాజ్, రాము, టింకు, కార్ రాజుగారు, గొల్ల మల్లేష్, అఫ్జల్ ,పటాన్చెరు పట్టణ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ పండ్లను తింటే మీకు అసలు క్యాన్సర్ రాదు..

**ప్రస్తుతం భారతీయులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సవాళ్లల్లో క్యాన్సర్ కూడా ఒకటి. రోజురోజుకీ ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందనే చెప్పవచ్చు.**

జీవన విధానంలో మార్పులు, ధూమపానం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, రేడియేషన్ కు ఎక్కువగా గురవ్వడం, రసాయనాలు కలిగిన ఆహారాన్ని



తీసుకోవడం, జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అలాగే ఈ వ్యాధికి సరైన మందు లేదనే విషయం మనందరికీ తెలిసిందే. కనుక వ్యాధి బారిన పడి బాధపడడానికి బదులుగా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మన ఆహారంలో మార్పులు చేసుకోవడం మరింత అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**మామిడి, నేరేడు..**

క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదపడతాయని వారు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదల తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయని వారు తెలియజేస్తున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే పండ్ల గురించి వివరాలను అందిస్తున్నారు. మామిడి పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అసాధారణ కణాల పెరుగుదల వేగం తగ్గుతుంది. అలాగే నేరేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో మనకు సహాయపడతాయి. వీటిలో యాంటీ ప్రొలిఫెరేటివ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి హానికారక కణాల వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి.

**ఉసిరి, మారేడు..**

ఉసిరికాయలను తీసుకోవడం వల్ల కూడా మనం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఉసిరిలో ప్రీక్లినికల్ నమూనాలు ఉంటాయని వీటి సారం క్యాన్సర్ పై ఆశాజనక ప్రభావాలను చూపించదని నిపుణులు చెబుతున్నారు. అలాగే కోకుమ్ అనే పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ పండ్లల్లో ఫైటోకెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అదేవిధంగా మారేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతో దోహదపడతాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వీటిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కణాలను రక్షించడంలో సహాయపడతాయని తెలియజేస్తున్నారు.

**పనస, వాక్కాయలు..**

అలాగే ఆహారంలో భాగంగా పనస పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇవి కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి క్యాన్సర్ ను నిరోధించడంలో ఎంతో దోహదపడతాయి. క్యాన్సర్ ను ఎదుర్కోవడంలో వాక్కాయ పండ్లు కూడా మనకు ఎంతో ఉపయోగపడతాయి. వీటిలో ఉండే రక్షణ సమ్మేళనాలు క్యాన్సర్ మార్పులను నివారించడంలో తోడ్పడతాయి. ఇక మంకీ జాక్ ఫ్రూట్ పండ్లు కూడా క్యాన్సర్ అభివృద్ధిని తగ్గిస్తాయి. ఈ పండ్లు మనలో చాలా మందికి తెలియవు. వీటిలో ఉండే ఫైటోకెమికల్స్ క్యాన్సర్ వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి. ఈ విధంగా ఈ పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాప్తి తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తగ్గుతాయి.

# ఢిల్లీలో ఇక ఆక్స్ లే ప్యూరిఫైడ్ వాటర్

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పేరు గాంచిన ఆక్స్ లే ప్యూరిఫైడ్ వాటర్ కంపెనీ ఇప్పుడు ఢిల్లీలో కూడా తన అమ్మ కాలను ప్రారంభించబోతుంది. సుమారు 13 సంవత్సరాలుగా తెలంగాణలోని ప్రముఖ నగరాలు, పట్టణాల్లో "అక్స్ లే" తన అమ్మకాలను చేస్తుంది. ఇక తాజాగా ఢిల్లీలో కూడా ఆక్వా ఫీన్ కంపెనీ ఆధ్వర్యంలో తయారు అయ్యే "అక్స్ లే" వాటర్ బాటిల్స్ ను విక్రయించేందుకు ఢిల్లీకి చెందిన ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీతో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి.రావు, ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీ ఎం.డి మనిదీప్ సింగ్ ల మధ్య మంగళవారం ఢిల్లీలో జరిగింది. దీనితో తెలంగాణలో అత్యంత ప్రాచుర్యం పొందిన సంస్థ అక్స్ లే వాటర్ ఇక నుంచి ఢిల్లీ నగర వీధుల్లో కూడా ప్రజలు అందుబాటులో ఉండనుందని అక్స్ లే కంపెనీ ఎం.డి ఎన్.వి రావు తెలిపారు. తన వ్యాపార విస్తరణలో భాగంగా ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి రావు ఢిల్లీకి వెళ్లి ఈ ఒప్పందాన్ని చేసుకున్నారు.



# మహిళా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

**ఆసరా పింఛన్లు, ఉపాధి, భద్రతపై తక్షణ చర్యలు తీసుకోవాలి**

**ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లులక్ష్మి**

మేడ్చల్: మహిళలు అనేక సమస్యలతో సతమతమవుతున్నప్పటికీ, వాటి పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలంగాణ ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి విమర్శించారు. ఆసరా పింఛన్లు, ఉపాధి అవకాశాలు, భద్రత వంటి అంశాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈసీఐఎల్ కమలానగర్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో ఐద్వా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షురాలు ఎన్.సృజన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. మహిళల జీవన పరిస్థితులు రోజురోజుకూ కష్టతరంగా మారుతున్నాయని అన్నారు. ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకుని ఏండ్లు గడిచినా ఇప్పటికీ అమలు చేయకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లోనే పింఛన్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని, వెంటనే అమలు చేయాలని కోరారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం ప్రకటించినప్పటికీ, బస్సుల సంఖ్య తగ్గడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్సుల సంఖ్యను పెంచి సౌకర్యాన్ని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం కింద రు.2,500 ఆర్థిక సహాయం విషయాన్ని కూడా అసెంబ్లీలో చర్చించి అమలు చేయాలని సూచించారు.అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇందిరమ్మ ఇళ్లను సర్వే చేసి అందించాలని కోరారు. గ్యాస్ ధరలను రు.60 పెంచడం మహిళలపై అదనపు భారంగా మారిందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆ పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.దేశంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని, భద్రతా పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అన్నారు. మహిళల రక్షణలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శిస్తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఐద్వా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ మాట్లాడుతూ.. మహిళల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఆసరా పింఛన్లు, ఉపాధి, భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.



## ఉగాది పంచాంగం అందజేత.....

**ఆలేరు మార్చి 19 ప్రభాత సూర్య:** శ్రీ పరభావ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణానికి చెందిన, సీనియర్ పాత్రికేయుడు, టీయూడబ్ల్యూజే యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా సాక్షి పత్రికా స్టాపర్ యంబ నరసింహులు దంపతులకు గురువారం వారి నివాసంలో ఐవిఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ వారిని శాలువాతో సత్కరించి, పార్వతీ పరమేశ్వరుల లక్ష రుద్రాక్ష పూజలోని, ఐదు రుద్రాక్షలతో పాటు, నూతన పంచాంగాన్ని అందజేసి, శ్రీ పరభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిడి వెంకన్న



**ఖమ్మం(ప్రభాత సూర్య ప్రతినిది):** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఈరోజు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ నీ ప్రకటించారు, నేలకొండపల్లి మండలంలోని నేలకొండపల్లి కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మామిడి వెంకన్న ని నియమించినందుకు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ గా బచ్చలకూరి నాగరాజు



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది.. నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామానికి చెందిన బచ్చలకూరి నాగరాజు ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్ గా నియమించారు.కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాల ప్రతి పక్షంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాల చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పెట్టుకునే ఎన్నో పోరాటాల చేశారు.నాగరాజు విశేష కృషిని గుర్తించి టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతుంటే తనకు అవకాశం కల్పించిన మంత్రి పొంగులేటి కి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ కోసం వినియోగదారులు ఇబ్బందులు

హోళగుంద: :మండల కేంద్రానికి ప్రతి బుధవారం భారత్ గ్యాస్ సిలిండర్ ఏజెన్సీ,ఆదివారం ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారు లబ్ధిదారులకు ఆదోని నుంచి హోళగుందకు వచ్చి వినియోగదారులు అందించేవారు.అయితే ఆదివారం ఇండియన్ గ్యాస్,మంగళవారం భారత్ గ్యాస్ సిలిండర్ కోసం దాదాపు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సిలిండర్ లను వరుసలో గ్యాస్ సిలిండర్ కోసం పడిగాపులు కాసిన ఏజెన్సీవారు మాత్రం హోళగుందకు రాకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.ముఖ్యంగా ఉగాది పండుగకు లబ్ధిదారులకు అవసరమైన సిలిండర్ అందకపోవడంతో సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని....ప్రజల ఇబ్బందులు కనబడవా...అన్ని మండిపడ్డారు.మరియు సిలిండర్ రాకపోవడంతో దాదాపు 200 మంది వినియోగదారులు ఖాళీ సిలిండర్లతో ఇళ్లకు వెనుదిరిగారు.కావున తహసీల్దార్ సమస్య పై దృష్టి సారించి సంబంధిత ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని చంద్రప్ప,చినిగి సాబ్,గాదిలింగ తదితరులు కోరా

## బద్వేల్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా ఆర్డీవో చంద్రమోహన్ బాధ్యతలు స్వీకరణ

**బద్వేలు:** బద్వేల్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బత్తుల ఆర్టీవో చంద్రమోహన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు మంగళవారం మున్సిపాలిటీ పాలవర్గం కాలం తీరిపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది అందులో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీకి ఆర్డిఓ చంద్రమోహన్ బాధ్యతలు స్వీకరించారు ఆయనకు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు



## ట్రూజాన్ సోలార్ టార్గెట్ రూ.650 కోట్లు!

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: సౌర విద్యుత్ వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో కార్యకలాపాలను గణనీయంగా విస్తరిస్తున్నట్లు ట్రూజాన్ సోలార్ పేరిట సౌర విద్యుదుత్పత్తుల సేవలందించే సన్‌టెక్ ఎనర్జీ సిస్టమ్స్ వ్యవస్థాపకుడు సీహెచ్ భవానీ సురేష్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూ. 300--350 కోట్ల ఆదాయాన్ని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో దీనికి రెట్టింపు స్థాయిలో రూ. 600--650 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఇప్పటివరకు రెసిడెన్షియల్, కమర్షియల్ తదితర విభాగాల్లో 10,000కు పైగా రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్స్ చేసినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం 600 మంది పైగా సిబ్బందితో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు 5 రాష్ట్రాల్లో కార్యకలాపాలు సాగిస్తున్నామని సురేష్ తెలిపారు. వచ్చే నాలుగైదు నెలల్లో తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్ తదితర 4 రాష్ట్రాలకు విస్తరిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటివరకు దాదాపు రూ. 80 కోట్లు ఇన్వెస్ట్ చేశామన్నారు.

## ఐక్యూ15ఆర్ స్మార్ట్‌ఫోన్: ధర ఎంతంటే?

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ కొత్తగా 15ఆర్ ఫోన్‌ను మార్కెట్లో లాంచ్ చేసింది.



డిస్కౌంట్లు, ఆఫర్లు పోగా ధర రూ. 40,999 నుంచి ప్రారంభమవుతుంది. మార్చి 3 నుంచి అమెజాన్, ఐక్యూ ఈ-స్టోర్, రిలయన్స్ డిజిటల్ స్టోర్స్ మొదలైన వాటిల్లో సేల్ మొదలవుతుంది. ఇందులో 6.59 అంగుళాల డిస్‌ప్లే, స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 5, 7600 ఎంఏహెచ్ బ్యాటరీ, సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ2, ఆండ్రాయిడ్ 16 ఆధారిత ఆరిజన్ ఓఎస్ 6.0 తదితర ఫీచర్లు ఉంటాయి. 4 ఏళ్ల పాటు సాఫ్ట్‌వేర్, 6 ఏళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ లభిస్తాయి. ఇది 100W ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.


## తెలంగాణలో మహీంద్రా నయా రోటావేటర్లు

ముంబై: దేశీయ వాహన తయారీ రంగ దిగ్గజ సంస్థల్లో ఒకటైన మహీంద్రా అండ్ మహీంద్రా.. తెలంగాణ మార్కెట్‌కు తమ నూతన రోటావేటర్ సిరీస్‌ను పరిచయం చేసింది. మహావతార్, మహావతార్ హెచ్‌డీ పేరిట హెవీ-డ్యూటీ రోటావేటర్లను అందుబాటులోకి తెచ్చింది. ఎలాంటి భూముల్లోనైనా ఇవి సమర్థవంతంగా పనిచేయగలవని ఈ సందర్భంగా కంపెనీ స్పష్టం చేసింది. కాగా, అన్ని రకాల పంటలకు అనువైన కొత్త ఉత్పత్తులను తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామని ఈ వ్యవసాయ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఇప్పటికే మహీంద్రా ట్రాక్టర్లు దేశీయ వ్యవసాయ రంగంలో ఎలాంటి పాత్రను పోషిస్తున్నాయో తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రాక్టర్లతోపాటు రైతులకు ఉపయోగపడేలా పంట సాగులో అవసరమైన అన్నిరకాల ఉత్పత్తులనూ మహీంద్రా మార్కెట్‌లోకి తెస్తున్నది. ఇందులోభాగంగానే సరికొత్త రోటావేటర్లను తీసుకొచ్చింది.




# షాపింగ్ బిల్లుకు నో ఫోన్‌నెంబర్!

షాపింగ్ మాల్స్ ఎంట్రీ వద్ద.. రిటైల్ స్టోర్లలో బిల్లింగ్ దగ్గర మొబైల్ ఫోన్ నంబర్ అడుగుతున్నారా..? వారు అడిగిన వెంటనే చెప్పేస్తున్నారా..? అవసరం లేదు. వ్యక్తిగత మొబైల్ నంబర్‌ను వాణిజ్య కేంద్రాల వద్ద ఇవ్వాల్సిన అవసరం లేనే లేదు. ఈ విషయాన్ని చట్టాలు స్పష్టం చేస్తున్నాయి. షాపింగ్ మాల్స్, రిటైల్ స్టోర్లకు ఈ విషయమై ప్రభుత్వం ఏవైనా మార్గదర్శకాలు జారీ చేసిందా? అంటూ లోక్‌సభ ఎంపీ జనార్ధన్ సింగ్ సిగ్రివాల్ లోక్‌సభలో ఈ అంశాన్ని ప్రత్యేకంగా లెవనెత్తగా.. కేంద్రం బదులు ఇచ్చింది. రిటైలర్లకు వాటి అసోసియేషన్ల ద్వారా ఈ విషయంలో 2023 మే 26న సూచలను జారీ చేసినట్టు చెప్పారు. వీటి ప్రకారం.. వినియోగదారుల అభీష్టం మేరకే మొబైల్ నంబర్ తీసుకోవాల్సి ఉంటుంది. మొబైల్ నంబర్ వెల్లడించాలని ఏ నిబంధన కూడా నిర్దేశించడం లేదు. నంబర్ వెల్లడించేందుకు వినియోగదారులు తిరస్కరించొచ్చు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్



యాక్ట్ 2023, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ రూల్స్ 2025 అన్నవి పౌరుల వ్యక్తిగత డేటా (మొబైల్ నంబర్లు సహా) దుర్వినియోగం కాకుండా, తగిన రక్షణ కల్పించాలని స్పష్టం చేస్తున్నాయి. ఒకవేళ తమ వ్యక్తిగత డేటా దుర్వినియోగం అయినట్టు గురిస్తే కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు కూడా చేయొచ్చు.

# ఏఐ యుగం.. సముద్రంలో కేబుళ్లు కాపాడుకోవడమే కీలకం

న్యూఢిల్లీ: ఏఐ యుగంలో డిజిటల్ లక్ష్యాల సాధనకు సముద్ర అంతర్భాగంలో (సబ్ సీ) వేసే కేబుల్ నెట్‌వర్క్ కీలకమైందని టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ చైర్మన్ అనిల్ కుమార్ లాహోటి తెలిపారు. అయితే, ప్రకృతి విపత్తులు, భౌగోళిక--రాజకీయ ఉద్రిక్తతలు, డేటాకి డిమాండ్ మొదలైన వాటి వల్ల తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న సబ్‌మెరైన్ కేబుల్ వ్యవస్థల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇందుకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించేందుకు సాంకేతిక ఆవిష్కరణలు, నిర్వహణపరమైన సామర్థ్యాలను మెరుగుపర్చుకోవడం, విధానాలపరమైన చర్యల్లాంటి బహుముఖ వ్యూహం అవసరమని పేర్కొన్నారు. కేబుల్స్ వేసే మార్గాల ప్లానింగ్, రిస్కులు తక్కువగా ఉండే ప్రాంతాలను ఎంచుకోవడం, రియల్ టైమ్ మానిటరింగ్ సిస్టమ్‌లను వినియోగించడంలాంటి అంశాలతో నష్టాలను నివారించవచ్చని బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం నిర్వహించిన సదస్సులో పాల్గొన్న సందర్భంగా లాహోటి చెప్పారు. సబ్‌మెరీన్ కేబుల్ వ్యవస్థ భద్రతను బలోపేతం చేసేందుకు అంతర్జాతీయ సహకారం, పటిష్టమైన నియంత్రణ విధానాలు అవసరమన్నారు. సబ్ సీ కేబుల్, డిజిటల్ క్లౌడ్ మౌలిక సదుపాయాలు డిజిటల్ ప్రపంచానికి, ఏఐ యుగానికి కీలకమైన ఇన్‌ఫ్రాగా మారాయని చెప్పారు. ఈ నేపథ్యంలో క్లౌడ్ మౌలిక సదుపాయాలకు సంబంధించి పటిష్టమైన సైబర్ సెక్యూరిటీ చర్యలు, నిరంతరం పొంచి ఉన్న ముప్పులను ప ర్యవేక్షించడం కీలకమని ఆయన పేర్కొన్నారు.

**రికార్డు స్థాయిలో డేటా వినియోగం..**



దేశీయంగా డిజిటల్ వినియోగం చాలా వేగంగా వృద్ధి చెందుతోందని, గత దశాబ్దకాలంలో బ్రాడ్‌బ్యాండ్ యూజర్ల సంఖ్య ఆరు రెట్లు ఎగిసిందని లాహోటి చెప్పారు. 2025 నవంబర్ నాటికి ఇది 100 కోట్ల మైలురాయిని అధిగమించిందని వివరించారు. కనెక్టివిటీ వల్ల డేటా వినియోగం రికార్డు స్థాయిలో పెరిగిందని, ప్రపంచంలోనే అత్యధికంగా మొబైల్ యూజర్లు నెలకు సగటున 27 జీబీ మేర వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. 'డేటా వినియోగం, డిజిటలీకరణ, ఏఐ వృద్ధి మొదలైన వాటి వల్ల గ్లోబల్ డేటా సెంటర్ల మౌలిక సదుపాయాలకు, సబ్‌మెరైన్ కేబుల్ వ్యవస్థలకు డిమాండ్ పెరుగుతోంది' అని లాహోటి చెప్పారు.

## యాక్టివాకు ఫుల్ డిమాండ్.. ఒక్క రాష్ట్రంలోనే 50 లక్షల సేల్స్!



హోండా మోటార్‌సైకిల్ & స్కూటర్ ఇండియా కంపెనీకి చెందిన యాక్టివాకు ఇండియాలో మంచి డిమాండ్ ఉంది. దీంతో దేశవ్యాప్తంగా మంచి అమ్మకాలు పొందిన ఈ టూవీలర్.. ఒక్క మహారాష్ట్రలో మాత్రమే 50 లక్షల సేల్స్ సాధించింది. హోండా యాక్టివా స్కూటర్ 25 సంవత్సరాల్లో 50 లక్షల (ఒక్క మహారాష్ట్రలో మాత్రమే) అమ్మకాలను సాధించింది. కంపెనీ ప్రకారం.. పూణే, ముంబై, థానే, నాగ్‌పూర్ & నవీ ముంబై వంటి ప్రధాన నగరాల్లో వీటి అమ్మకాలు ఎక్కువగా ఉన్నాయి. దీన్నిబట్టి చూస్తే ఈ స్కూటర్‌కు ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

**హోండా యాక్టివా**

మార్కెట్లో హోండా యాక్టివా రెండు మోడల్స్‌లో లభిస్తోంది. ఒకటి యాక్టివా 6జీ (110సీసీ), యాక్టివా 125 (125సీసీ). యాక్టివా 6జీ ధర సుమారు రూ.81,000 నుంచి రూ. 95,500 (ఎక్స్ షోరూమ్) వరకు ఉంటుంది. యాక్టివా 125 ధరలు రూ.91000 నుంచి రూ.96000 (ఎక్స్ షోరూమ్) మధ్యలో ఉంటుంది. యాక్టివా 6జీ స్కూటర్ 109.51 సీసీ ఇంజిన్ ద్వారా 7.8 పీఎస్ పవర్, 8.8 ఎన్ఎమ్ టార్క్ అందిస్తుంది. యాక్టివా 125 మోడల్ 123.92 సీసీ ఇంజిన్ ద్వారా 9.5 పీఎస్ పవర్, 11.5 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది.



## మెర్సిడెస్ బెంజ్ రీకాల్ ఈ మోడల్స్‌పై ఎఫెక్ట్

మెర్సిడెస్ బెంజ్ ఇండియా.. భారతదేశంలో స్వచ్ఛంద రీకాల్ ప్రకటించింది. ఈ ప్రభావం 149 వాహనాలపై చూపుతుంది. కంపెనీ దీనికి సంబంధించిన రీకాల్ నోటీసును ఫిబ్రవరి 15న జారీ చేసింది. బెంజ్ రీకాల్ ప్రభావం.. సీఎల్ఈ క్యాబ్రియోలెట్, సీఎల్ఈ 53 ఏఎంజీ కూపే & సీ 63 ఎస్ఈ పెర్ఫార్మెన్స్ వాహనాలపై పడింది. అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్)లో సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున సంస్థ రీకాల్ జారీ చేసింది. కొన్ని సందర్భాల్లో.. ఎమర్జెన్సీ స్టాప్ అసిస్ట్ ఫంక్షన్ పనిచేయకపోవచ్చని కూడా మెర్సిడెస్ బెంజ్ పేర్కొంది.రీకాల్ ప్రభావానికి గురైన వాహనాలు 2 సెప్టెంబర్ 2024 & 18 మార్చి 2025 మధ్య తయారు చేసినవని తెలుస్తోంది. రీకాల్ నోటీసు పొందిన కస్టమర్లు అధీకృత మెర్సిడెస్-బెంజ్ సర్వీస్ సెంటర్లు నేరుగా సంప్రదించి.. అవసరమైన తనిఖీ చేసుకోవచ్చు. డబ్బు చెల్లించకుండానే సమస్యను పరిష్కరించుకోవచ్చు.

## మరో కొత్త కారు.. మార్కెట్లోకి టేరాన్ ఆర్-లైన్

ముంబై: ప్రముఖ ఆటో మొబైల్ దిగ్గజం వోక్స్ వ్యాగన్ సరికొత్త కారును మార్కెట్ లోకి లాంచ్ చేసింది. వ్యాగన్ టేరాన్ ఆర్--లైన్ పేరుతో వచ్చిన ఈ 7 సీటర్ ఎస్‌యూవీ ధర రూ.46.99 లక్షలుగా (ప్రారంభ ఎక్స్-షోరూం ధర) కంపెనీ నిర్ణయించింది. డిజైన్ పరంగా ఈ వాహనం ముందుభాగంలో ఐక్యూ లైట్‌తో కూడిన హెడ్ మ్యాట్రిక్స్ ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లున్నాయి.ఈ టేరాన్ ఆర్--లైన్‌లో 2.0--లీటర్ టీఎస్ఐ ఈఏ888 ఈవో4 పెట్రోల్ ఇంజిన్ అందించారు. ఈ శక్తివంతమైన ఇంజిన్ గరిష్ఠంగా 204 పీఎస్ పవర్, 320 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనికి 7--స్పీడ్ డీఎస్‌జీ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ జతచేశారు. 4మోషన్ ఆల్--వీల్ డ్రైవ్ (ఏడబ్ల్యూడీ) సిస్టమ్ వాహనానికి మెరుగైన గ్రిప్, స్థిరత్వాన్ని అందిస్తుంది. టెక్నాలజీ విషయానికి వస్తే, రెండు హై--పవర్ యూఎస్‌బీ--సీ (45డబ్ల్యూ) పోర్ట్‌లు, రెండు మొబైల్ ఫోన్ల కోసం వైర్‌లెస్ ఛార్జింగ్ సదుపాయం ఇవ్వడం ద్వారా కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అదనంగా, ఆగ్మెంటెడ్ రియాలిటీ(ఏఆర్) హెడ్--అప్ డిస్‌ప్లే ద్వారా నావిగేషన్, వేగం వంటి ముఖ్యమైన సమాచారం డ్రైవర్‌కు నేరుగా విండ్‌స్క్రీన్‌పై ప్రొజెక్ట్ అవుతుంది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.